తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
29-06-2024
శనివారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 306 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత

jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889

JB జయభేరి



## భూకబ్జాలపై రేవంత్ గురి...

2 లో




## షాంఘై సదస్సుకు మోడీ దూరం

» వెళ్లనున్న కేంద్రమంత్రి

వచ్చే నెలలో కజకిస్థాన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు ప్రధాని మోడీ దూరం అయ్యారు. మోడీ తరపున కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హాజరుకానున్నారు. భారత ప్రతినిధి బృందానికి కేంద్రమంత్రి నాయకత్వం వహించనున్నారు. జులై 3, 4 తేదీల్లో జరగనున్న షాంఘై సదస్సుకు ప్రధాని మోడీ హాజరవుతారని తొలుత ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే తాజాగా ఆయన వెళ్లడం లేదని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో చెప్పారు. గత ఏడాది ఎస్‌సీవో సదస్సుకు భారత్ ఆతిథ్యమివ్వగా చైనా, రష్యా ప్రధానులు రాలేమని చెప్పడంతో వర్చువల్‌గా సదస్సును నిర్వహించారు. మోడీ వెళ్లకపోవడానికి కారణాలను తెలియజేయలేదు. అయితే చైనాతో సంబంధాలు దెబ్బతిన్న కారణాన పర్యటనకు దూరంగా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మంగళవారం ప్రెసిడెంట్ కస్సిమ్‌జోమార్ట్ టోకయేవ్ నుంచి ప్రధాని మోడీకి ఫోన్ కాల్ వచ్చినప్పుడు భారతదేశం తన వైఖరిని కజకిస్తాన్‌కు తెలియజేసినట్లు సమాచారం. SCOలోని తొమ్మిది సభ్య దేశాలు ఉన్నాయి. భారతదేశం, చైనా, ఇరాన్, కజకిస్తాన్, కిర్గిజిస్తాన్, పాకిస్తాన్, రష్యా, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ ఉన్నాయి. కోవిడ్19 మహమ్మారి ప్రారంభానికి ముందు జరిగిన శిఖరాగ్ర సమావేశాలకు మోడీ హాజరయ్యారు. ఇక 2022లో ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించడానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చించడానికి శిఖరాగ్ర సమావేశానికి ఉజ్బెకిస్తాన్‌కు మోడీ వెళ్లారు.

## ఒక్కొక్క మెట్టు దిగుతున్న కేసీఆర్

...మిగతాది 2 లో



3 లో

## నీటి గుంతలో పడి చిన్నారి మృతి

## ఢిల్లీ విమానాశ్రయంలో కూలిన రూఫ్

» ఒకరు మృతి... ఆరుగురికి గాయాలు
» పలు వాహనాలు ధ్వంసం



2 లో



2 లో

## బెజవాడలో దారుణం

ప్రేమ కాదన్నాడని...
ప్రియురాలి తండ్రి హత్య



## ఇండియాకు ప్రభాకరరావు..?

✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 28:


ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన ప్రభాకర్ రావు ఇండియాకు వస్తున్నట్టు కొన్ని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ నెల 26వ తేదీతో ప్రభాకర్ రావు వీసా గడువు ముగియనున్నట్టు ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో ఇది వరకే తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావును విచారించడానికి పోలీసులు చాలా రోజులుగా ఎదురుచూస్తున్నారు. ఒక వేళ ప్రభాకర్ రావు ఇండియాలో అడుగుపెడితే.. మరుక్షణమే పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉన్నది. ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌లోకి తీసుకోవడానికి

...మిగతాది 3 లో

2 లో

## అర్థం లేని రేవంత్ వ్యూహం

### మంత్రి వర్గంలో ఖాళీలు లేవంటూ కామెంట్



తెలంగాణ మంత్రి వర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. కేవలం పన్నెండు మంది మంత్రులు మాత్రమే ఉన్నారు. కీలక మంత్రిత్వ శాఖలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరే ఉన్నాయి. అంతే కాదు పదేళ్లుగా పార్టీ కోసం పోరాడి ఎమ్మెల్యేలుగా గెలిచిన సీనియర్ నేతలు మంత్రి పదవుల కోసం ఆరాటంగా ఎదరు చూస్తున్నారు. ఇలాంటి వారందరికీ పార్టీ అధినాయకత్వం లోక్ సభ ఎన్నికల డెడ్ లైన్ పెట్టింది. మంచి ఫలితాలు సాధిస్తే మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని ఆశ కల్పించారు. దీంతో అందరూ శ్రమపడ్డారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే అభ్యర్థిగా రేవంత్ రెడ్డి సన్నిహితుడుగా పేరు తెచ్చుకున్న సామల కిరణ్ కుమార్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చినా దగ్గరుండి గెలిపించుకుని వచ్చారు. మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని ఆయన గట్టిగా పట్టుబడుతున్నారు. ఇలాంటి ఆశావహులంతా ఆశగా ఎదురు చూస్తున్న వేళ రేవంత్ రెడ్డి ఢిల్లీలో అసలు విషయం చల్లగా చెప్పారు. అసలు మంత్రివర్గంలో ఖాళీలు లేవని తేల్చేశారు.

▸▸ మొదటిపేజీ తరువాయి

## అర్థం కానీ రేవంత్ వ్యూహం

ఇలా ఎందుకు చెప్పాల్సి వచ్చిందన్నదానిపై ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే విస్తృత చర్చ జరుగుతోంది. తెలంగాణలో మొత్తం శాసనసభ్యుల సంఖ్య 119. ఇందులో పదిహేను శాతం మందికి మాత్రమే మంత్రులుగా ఉండేందుకు అవకాశం ఉంది. అంటే ముఖ్యమంత్రి సహా పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మరో పదకొండు మంది ప్రమాణం చేశారు. అంటే పన్నెండు మంది ప్రమాణం చేశారు. మరో ఆరు ఖాళీలు ఉన్నాయి. సామాజికవర్గాల ప్రకారం చూస్తే పన్నెండు మందిలో ముఖ్యమంత్రితో సహా నలుగురు రెడ్లకు చోటు లభించింది. మంత్రులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పదవులు పొందారు. ఎస్సీల్లో మాల సామాజిక వర్గానికి చెందిన భట్టి విక్రమార్కకు డిప్యూటీ పదవి లభించింది. మరో మాదిగ సామాజిక వర్గానికి చెందిన దామోదర రాజనర్సింహాకు మంత్రి లభించింది. ఎస్టీల్లో ఆదివాసీ వర్గం నుంచి సీనియర్ అయిన ధనసరి అనసూయ ఆలియాస్ సీతక్కకు కేబినెట్‌లో చోటు లభించింది. బీసీల్లో గౌడ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్, పద్మశాలి వర్గానికి చెందిన కొండా సురేఖకు చోటు దక్కింది. బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కమ్మ సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, వెలమ సామాజిక వర్గం నుంచి జూపల్లి కృష్ణారావు ప్రమాణస్వీకారం చేశారు. మంత్రివర్గంలో ఆరుగురు ఓసీలు ఉంటే...బీసీలు ఇద్దరు, ఎస్సీలు ఇద్దరు, గిరిజనులు ఒకరు ఉన్నారు. మంత్రి పదవులు ప్రతి జిల్లాకు ఉండేలా చూసుకుంటారు. తెలంగాణలో జిల్లాలు ఎక్కువ కాబట్టి ఉమ్మడి జిల్లాలకు అయినా కనీసం ఒక్కరైనా మంత్రి పదవి ఉండేల చూసుకుంటారు.కానీ ఈ విషయంలో రేవంత్ రెడ్డి సమన్యాయం చేయలేకపోయారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలకు కేబినెట్ లో చోటు లభించలేదు. ఈ జిల్లాల నుంచి పలువురు నేతలు ఎమ్మెల్యేలుగా గెలుపొందినప్పటికీ...సామాజిక సమీకరణాల భాగంగా పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేతలు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామి, మాజీ మంత్రి గడ్డం వినోద్, ప్రేమ్‌సాగర్‌రావు కేబినెట్ లో చోటు ఆశిస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి, బోధన్ నుంచి గెలుపొందిన సుదర్శన్‌రెడ్డి కూడా మంత్రివర్గంలోకి తీసుకుంటారని ఎదురు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సీనియర్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి...కేబినెట్ లో అవకాశం లభిస్తుందని ఆశించారు. వీరికి కూడా అమాత్య పదవి దక్కలేదు. హైదరాబాద్‌లో ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందలేదు. దీంతో పార్టీలో చేరిన దానం నాగేందర్ మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. అదే సమయంలో ఖమ్మం జిల్లాకు మూడు, కరీంనగర్, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు రెండేసి పదవులు దక్కాయి. మంత్రి పదవుల కోసం రేవంత్ రెడ్డితో పాటు హైకమాండ్ పైనా తీవ్ర ఒత్తిడి ఉంది. కనీసం నాలుగైదు స్థానాలను భర్తీ చేసి ఒక్క దాన్ని ఖాళీగా ఉంచాలనుకున్నారు. ఈ మేరకు జాబితా సిద్ధం చేసి కాంగ్రెస్ వద్దకు రేవంత్ రెడ్డి తీసుకెళ్లారని ప్రచారం జరుగుతోంది. కొత్తగా చేర్చుకున్న వారిలో ఒకరిద్దరికి మంత్రి పదవులు ఇచ్చేందుకు రేవంత్ సిద్ధమయ్యారని భావిస్తున్నారు. అయితే హైకమాండ్ దీనికి అంగీకరించలేదని తెలుస్తోంది. అదే సమయంలో మంత్రి పదవుల విషయంలో తమ సిఫారసులు చూడాలని భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వాళ్లు కూడా కొన్ని పేర్లను హైకమాండ్ కు ఇచ్చారు. ఆ పేర్లు.. రేవంత్ రెడ్డి ఇచ్చిన పేర్లు వేర్వేరు. వాటిలో పేర్లను ఖరారు చేస్తే వర్గ పోరాటం మరింత పెరుగుతుందన్న ఆందోళనతో కాంగ్రెస్ పార్టీ ఏకాభిప్రాయానికి రావాలని ముఖ్యమంత్రితో పాటు ఇతర నేతలకు సహా లిచ్చినట్లుగా తెలుస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని పార్టీలో చేర్చుకోవడమే కాదు.. వారికి మంత్రి పదవులు కూడా ఇస్తే పార్టీలో తిరుగుబాటు వస్తుందని.. పార్టీని నమ్ముకున్న వారికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ సహజంగానే వినిపిస్తోంది. అదే సమయంలో భర్తీచేయాల్సిన పదవులు ఆరే ఉన్నాయి. కానీ ఆశించేవారు అంత కంటే ఎక్కువ ఉన్నారు. ఎవరికి ఇచ్చి ఎవరికి ఇవ్వకపోయినా మిగిలిన వాళ్లు అసంతృప్తికి గురవుతారు. మామూలుగా అయితే పార్టీని నమ్ముకున్న వారికి పదవులు ఇచ్చి.. సామాజిక సమీకరణాలు కుదరని వారికి ఎలాగోలా సర్ది చెప్పుకుని రేవంత్ బయటపడేవారు. కానీ బీఆర్ఎస్‌ను బలహీనం చేయాలన్న లక్ష్యంతో ఆపరేషన్ ఆకర్ష్ ను ప్రయోగించి బీఆర్ఎస్ పార్టీ నేతల్ని చేర్చుకుంటూండటంతో కొత్త తలనొప్పులు వస్తున్నాయి. హైదరాబాద్ కు మంత్రి ఉండాలంటే.. ఇప్పుడు దానం నాగేందర్ తో ప్రమాణం చేయించాలి. ఎంపీగా ఓడిపోతే ఆయనకు పదవి ఇస్తామని హామీ ఇచ్చారన్న ప్రచారం ముందు నుంచీ జరుగుతోంది. ఆయనకు పదవి ఇస్తే ఇతర కాంగ్రెస్ నేతలు ఫైర్ అవుతారు. అలాగే మరికొంత మందినేతల చేరికపైనా పార్టీలో అసంతృప్తి ఉంది. అన్నీ కలిపి రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా మారుతూండంతోనే ఆయన మంత్రివర్గ విస్తరణ విషయాన్ని తాత్కలికంగా పక్కకు పెట్టేశారని అంటున్నారు. అయితే.. ఈ పదవుల కోసం ఎప్పుడూ ఒత్తిడి ఉంటూనే ఉంటుంది. రేవంత్ పరిష్కరించుకోలేని సమస్యగా దీన్ని పక్కన పెట్టేస్తే అంతకంతకూ పెరుగుతూనే ఉంటుందన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది.

## బెజవాడలో దారుణం

విజయవాడలోని బృందావన్ కాలనీలో జరిగిన హత్య జిల్లానో షేక్ చేస్తోంది. ప్రేమకు అడ్డుగా ఉన్నాడన యువతి తండ్రిని అత్యంత పాశవికంగా చేసిన హత్య రాజధాని ప్రాంతంలోనే హాట్‌టాపిక్‌గా మారింది.బృందావన్ కాలనీ చెరువు సెంటర్‌కు చెందిన కె.శ్రీరామచంద్రప్రసాద్ కిరాణాదుకాణం నడుపుతున్నాడు. ఆయనకు ఓ కుమార్తె ఉంది. ఆమె పేరు దార్శని. ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతోంది. విద్యాధరపురానికి చెందిన గడ్డం శివమణికంఠ ఓ ప్రైవేట్ స్కూల్‌లో పీఈటీగా పని చేస్తున్నాడు. వీళ్లిద్దరికి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది హత్యకు దారి తీసింది. నాలుగేళ్ల క్రితం మణికంఠకు, దార్శని ఇన్‌స్టాలో పరిచయమైంది. ఆ పరిచయం ప్రేమగా మారింది. మణికంఠతో కుమార్తె తిరుగుతుందని తెలుసుకున్న కె.శ్రీరామచంద్రప్రసాద్ బాధపడ్డాడు. కుమార్తెను పిలిచి బుద్ధిగా చదువుకోవాలని ఇప్పుడున్న ఆకర్ష తర్వాత ఉండదని హితబోధ చేశాడు. కుమార్తెకు హితబోధన చేసిన కె.శ్రీరామచంద్రప్రసాద్ మణికంఠను పిలిచి అవే మాటలు చెప్పాడు. తన బిడ్డతో తిరగొద్దని సర్ది చెప్పాడు. అది జరిగిన తర్వాత దార్శని మణికంఠతో మాట్లాడటం మానేసింది. అయినా మణికంఠ ఆమె వెంట పడటం మానలేదు. పెళ్లి చేసుకోవాలంటూ ఒత్తిడి చేస్తూ వచ్చాడు. మణికంఠ ప్రవర్తనతో విసిగిపోయిన కె.శ్రీరామచంద్రప్రసాద్ ఫ్యామిలీ వాళ్ల ఇంట్లో పంచాయితీ పెట్టింది. కొంత మంది పెద్ద మనుషులను తీసుకెళ్లి తన బిడ్డ జోలికి రావద్దని చెప్పాలని మణికంఠ తల్లికి చెప్పారు. అసలు విషయం తెలుసుకున్న ఆ ఫ్యామిలీ షాక్‌కి గురైంది. అప్పటి నుంచి ఆ ఫ్యామిలీలో దీనిపైనే రోజూ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. దార్శనిని దూరం చేయడంతో శ్రీరామచంద్రప్రసాద్‌పై మణికంఠ కసి పెంచుకున్నాడు. దీనికి తోడు ఇంట్లో విషయం చెప్పి తిట్టించడంతో మరింత కోపం రెట్టింపు అయింది. ఈ గొడవతోనే తన తల్లి ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఇక పగతో రగిలిపోయిన మణికంఠ గురువారం కాపు కాసి కె.శ్రీరామచంద్రప్రసాద్‌పై వేటు వేశాడు. కిరాణ దుకాణం కట్టేసి తండ్రీ కుమార్తె వస్తున్న టైంలో కాపు కాసి అటాక్ చేశాడు. తన బైక్‌తో వారి బైక్‌ను ఢీ కొట్టాడు. కింద పడిపోయిన శ్రీరామచంద్రప్రసాద్‌పై ఎటాక్ చేశాడు.చేతిలో ఉన్న కత్తిలో విచక్షరహింతగా నరికాడు. దార్శని ఎంత చెబుతున్నా వినిపించుకోలేదు. చివరకు ఆమెను కూడా చంపుతానని బెదిరించాడు. గొడవ సంగతి తెలుసుకొని స్థానికులు రావడంతో మణికంఠ పరారయ్యాడు. రక్తపు మడుగులో ఉన్న కె.శ్రీరామచంద్రప్రసాద్‌ను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు చెప్పారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో కూలిన రూఫ్

ఢిల్లీ ఎయిర్ పోర్టులో రూఫ్ కూలిన ఘటనలో ఆరుగురికి గాయాలు అయ్యాయి. ఒకరు మృతి చెందారు. ఢిల్లీలో కురుస్తున్న కుండపోత వర్షానికి ఈ ఘటన జరిగింది. పలు వాహనాలు, టాక్సీలు దెబ్బతిన్నాయి. ప్రమాద స్థి దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. చెక్ ఇన్ కౌంటర్లు తాత్కాలికంగా మూసివేసారు. టెర్మినల్ 1లో విమాన రాకపోకలు బంద్ అయ్యాయి. ఎయిర్ పోర్టు ఘటనపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. సహాయక చర్యలు చురుకుగా కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించామని అన్నారు. తెల్లవారు జామున ప్రమాదం విషయం తెలియగానే అగ్ని మాపక శకటాలు టెర్మినల్ 1 వద్దకు చేరుకున్నాయి. ఒర రూఫ్ షీటు, సపోర్ట్ బీములు కూలిపోయాయి. ఢిల్లీ పోలీసులు, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం, ఎన్డీఆర్ఎఫ్ దళాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి.

# ఒక్కొక్క మెట్టు దిగుతున్న కేసీఆర్

అధికారం కోల్పోయామని బాధనా... తెలంగాణ ప్రజలు నట్టేట ముంచారని కోపమా... ఏది ఏమైనాప్పటికీ పచ్చకామెర్లు వచ్చిన వాడికి లోకమంతా పచ్చగా కనబడినట్లు పది సంవత్సరాలు ఫామ్ హౌస్ కి పరిమితమై కన్ను నిన్ను కాకుండా పాలన చేసి ప్రజా సమస్యలు గాలికి వదిలి, ప్రతిపక్షాలను, వామపక్షాలను సైతం లెక్క చేయకుండా తన ఇష్టమైన రీతిలో నేనే రాజు,నేనే మంత్రి అన్న విధంగా పాలన చేసి బొక్క బోర్ల పడ్డ కేసీఆర్ ఒక్కొక్క మెట్టు దిగుతూ ప్రజలకు దగ్గర అవ్వాలని చూస్తున్న కెసిఆర్ ని ప్రజలు గమనిస్తున్నారు.



✍ జయభేరి, హైదరాబాద్ :

2023లో తెలంగాణలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టిన సంగతి తెలిసిందే. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యల మీద కొట్లాడి ప్రజల మన్నలను పొందాల్సింది పోయి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆంధ్ర ప్రాంతం వ్యక్తులు హైదరాబాదులో బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేశారని "తెలంగాణ ప్రజలకంటే ఆంధ్ర ప్రాంత వ్యక్తులు తెలివి కల్లవారని అనడం" కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ యువత కొద్దిగా అసహనాన్ని వ్యక్తం చేసి పార్లమెంటు ఎలక్షన్లో డిపాజిట్ గల్లంతయ్యే విధంగా తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే!

రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల సందర్భంలో ఇటీవల మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరడం, లిక్కర్ స్కామ్ లో కవితకు బెల్ లభించకపోవడం, జరుగుతున్న పరిణామాలు కెసిఆర్ కు కొంత చికాకు కలగడం పరిపాటిగా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యేలను ఫామ్ హౌస్ కి పిలిపించుకొని చిన్న పిల్లాడిలా ఎమ్మెల్యేలను ఓదార్చడం మన దగ్గర ప్లాన్ ఉందని చెప్పడం తన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం అని చెప్పొచ్చు. ప్రజా తీర్పును గౌరవించి ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాల్సిపోయి పాత రికార్డుల మాదిరి పాత పాట పాడుకుంటూ కెసిఆర్ తన సమయాన్ని వృధా చేస్తున్నాడని భావించవచ్చు.

పులి మీద స్వారీ చేసి, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన అని ప్రగల్బాలు పలికిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతిపక్షంలో ఉండుకుంటూ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాటం చేసి ఆరు గ్యారెంటీ లు అమలయ్యే విధంగా అధికార పార్టీ మీద కొట్లాడి ప్రజల ఆకాంక్షలకు నెరవేరే విధంగా ప్రజల మన్నలను పొంది మళ్ళీ తిరిగి అధికారంలోకి రావాలని ఆశిద్దాం.

✍ కొండ కింది సురేందర్ రెడ్డి
జర్నలిస్టు

# భూకబ్జాలపై రేవంత్ గురి



✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 28:

ప్రతి ఒక్కడి కన్ను సర్కార్ భూమిపైనే.. ఎక్కడ ఖాళీగా ఉందా అని ఎదురుచూసేవాడే. కనిపిస్తే క్షణాల్లో కబ్జా చేయడం. ఇది మనం రెగ్యులర్‌గా చూస్తునే ఉంటాం. మొన్నటి మియాపూర్ ఉదంతం కూడా సేమ్ ఇలాంటిదే.. అందుకే సర్కార్ ఈ కబ్జాలపై సీరియస్‌గా ఫోకస్ పెట్టింది. అలాంటివాటికి చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి.. ఇంతకీ ఏంటా విభాగం.. ఆ వింగ్ చేసే పని ఏంటి? కబ్జా. డైలీ కాకపోయినా.. వీక్లీ ఒకసారైనా మనం ఈ పదం పలకడమో.. వినడమో.. చూడటమో చేస్తాం.మరీ ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కబ్జాకు కాదేది అనర్హం అన్నట్టుగా ఉంది. ఖాళీ ప్లేస్ కనిపిస్తే అక్కడ రాత్రికి రాత్రే బోర్డులు పాతేయడం కామన్ అయింది. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి మళ్లీ నిందితులే కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఏళ్ల తరబడి కోర్టుల్లో ఆ కేసులు పెండింగ్ గా ఉంటున్నాయి. దాంతో ప్రభుత్వం ఆ స్థలాన్ని ఎందుకు వినియోగించుకోలేకపోతోంది. ఇక మరికొందరు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటున్నారు. మొన్నటి మియాపూర్ ఉదంతమే అందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ పేదలకు భూములు పేరుతో ప్రభుత్వ ఆస్తిని కబ్జాకు పెట్టేశారు మళ్లీ పోలీసులు ఎంటరై వారిని అక్కడి నుంచి పంపించాల్సి వచ్చింది. మూడు నాలుగు రోజుల పాటు పోలీసులు అక్కడే పికెట్ ఏర్పాటు చేశారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది.అందుకే సిటీతో పాటు శివారు ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సీనియర్ IPS అధికారి నేతృత్వంలో స్పెషల్ వింగ్ ఏర్పాటుకానుంది. ఆస్తుల పరిరక్షణ విభాగం పేరుతో ప్రత్యేక వింగ్ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపనుంది. సదరు అధికారి నేరుగా పురపాలకశాఖ కార్యదర్శికి లేదా సంబంధిత శాఖ మంత్రికి రిపోర్ట్ చేస్తారు. ఇందుకు సంబంధించిన జీవో త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. ఈ వింగ్ కు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక అధికారాలు ఇవ్వనుంది. ఎందుకంటే కబ్జాలపై రెవెన్యూ అధికారులు మానిటరింగ్ చేస్తున్నారు. కానీ ఇతరత్రా పనుల వల్ల పూర్తిస్థాయిలో దానిపై ఫోకస్ పెట్టడం లేదు. అదే ప్రత్యేక విభాగం ఏర్పాటు అయితే ఆ వింగ్ ఎప్పుడూ ఆ పని మీదే ఉంటుంది.కబ్జాలు చేసిన వారిపై క్రిమినల్ చర్యలకు సిఫారసు చేస్తారు. అలాంటి భూములను గుర్తించి రక్షిస్తారుప్రస్తుతం గ్రేటర్ తో పాటు HMDA పరిధిలో భూముల ధరలు విపరీతంగా ఉన్నాయి. ఎకరం భూమి ధర వందల కోట్ల రూపాయలు పలుకుతుంది. ధరలు పెరగడంతో కబ్జాలు కూడా పెరుగుతున్నాయి. బడాబాబులు రాజకీయ పలుకుబడితో ఇప్పటికే సర్కారు భూములను కబ్జా చేశారు. ప్రభుత్వ భూమి పక్కనే ఉన్న ప్రైవేట్ ల్యాండ్ ను కొనుగోలు చేస్తారు. తర్వాత ఆ ప్రభుత్వ భూమికే సున్నం పెట్టాలని చూస్తారు. కింది స్థాయి రెవెన్యూ సిబ్బందితో మిలాఖతై రికార్డులను సైతం తారుమారు చేస్తారు.కానీ ఇప్పుడు అవన్నీ కుదరవు.స్పెషల్ వింగ్ వారిపై ఉక్కుపాదం మోపనుంది. ప్రభుత్వ నిర్ణయంతో కబ్జాకోరులకు దడ మొదలైంది. ఇప్పటికే కబ్జాలకు పాల్పడిన అక్రమార్కులకు గుబులు పట్టుకుంది. ఇన్నాళ్లూ.. తమకున్న రాజకీయ పలుకుబడి, పరపతిని అడ్డం పెట్టుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా సీరియస్‌గా ఉంది. ఈ నేపథ్యంలో అధికారులు కూడా కఠినంగా వ్యవహరించనున్నారు. సో బీకేర్ ఫుల్.. ల్యాండ్ గ్రాబర్స్.



# చిన్నమ్మకు కలిసి రాని కాలం

✍ జయభేరి, విజయవాడ, జూన్ 28:

కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. ఎన్నికలకు ముందుగానే కూటమి ఏర్పడటంతో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పదవుల పంపిణీ జరిగిపోయింది. కేంద్ర, రాష్ట్ర కేబినెట్ లో అన్ని పార్టీలకూ అవకాశం కల్పించారు కేంద్ర ప్రభుత్వంలో జనసేనకు అవకాశమివ్వకపోయినా కూటమిలోని టీడీపీకి మాత్రం రెండు పదవులు లభించాయి. తెలంగాణలో ఎనిమిది స్థానాలను గెలవడంతో ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. ఏపీలో మూడు పార్లమెంటు స్థానాలు దక్కడంతో ఒకే ఒక్కరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇక శాసనసభ ఎన్నికల్లో బీజేపీ నుంచి ఆరుగురు గెలిచినా ఒక్కరికే రాష్ట్ర కేబినెట్ లో చోటు దక్కింది. ఈ లెక్కలన్నీ ఏం చెబుతున్నాయంటే... బలాబలాలను బట్టి, సామాజికవర్గాలను ప్రధానంగా తీసుకుని కేబినెట్ లో స్థానం కల్పించారు. అయితే ఎన్నికల ముందు నుంచి కూటమి ఏర్పాటు కాకమునుపే ఈసారి దగ్గుబాటి పురంద్రీశ్వరి విజయం సాధిస్తే ఖచ్చితంగా కేంద్ర మంత్రి పదవి లభిస్తుందని ప్రచారం పెద్దయెత్తున జరిగింది. ఎందుకంటే ఆమె రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా కూడా ఉన్నారు. తెలంగాణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి పదవి దక్కడంతో ఏపీలోనూ అదే ఫార్ములాను బీజేపీ కేంద్ర నాయకత్వం అనుసరిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ కేంద్ర కేబినెట్ లో పురంద్రీశ్వరికి స్థానం దక్కలేదు. అనూహ్యంగా నరసాపురం నుంచి తొలిసారి విజయం సాధించిన భూపతిరాజు శ్రీనివాసవర్మకు కేబినెట్ పదవి లభించింది. ఇది ఎవరూ ఊహించని విషయం. ఆయన కూడా ఊహించలేదు. తొలిసారి గెలిచిన తనకు కేంద్ర మంత్రి పదవి ఎందుకు వస్తుందని ఆయన భావించి ఉండవచ్చు కానీ ఏపీ సామాజిక పరిస్థితుల దృష్ట్యా పురంద్రీశ్వరికి కేంద్ర కేబినెట్ లో స్థానం దక్కలేదని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి కేంద్ర మంత్రులు పొందిన వారిలో పెమ్మసాని చంద్రశేఖర్ కమ్మ సామాజికవర్గం కావడంతో అదే సామాజికవర్గానికి మరో కేంద్ర మంత్రి పదవి ఎందుకు ఇవ్వడం అని నాయకత్వం భావించారని కూడా అంటున్నారు. మరో వైపు పురంద్రీశ్వరికి వ్యతిరేకంగా కొందరు కేంద్రనాయకత్వంపై వత్తిడి తెచ్చారని, బీజేపీ నేతల్లోనే కొందరు ఆమెకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వవద్దని చెప్పడంతో నాయకత్వం వెనక్కు తగ్గిందంటున్నారు. కొందరు సీనియర్ నేతలు ఆమెకు కేంద్ర మంత్రి పదవి ఇచ్చి పార్టీని సుదీర్ఘకాలం నుంచి నమ్ముకున్న వారిని అన్యాయం చేయవద్దని గట్టిగా కోరడంతో పార్టీ హైకమాండ్ కూడా ఆలోచించి చిన్నమ్మకు చేయి ఇచ్చినట్లు రాష్ట్ర బీజేపీలో గుసగుసలు వినపడుతున్నాయి.. పురంద్రీశ్వరికి స్పీకర్ పదవి దక్కుతుందని పెద్దయెత్తున ప్రచారం జరిగింది. మహిళ స్పీకర్ కు అవకాశం కల్పించడంలో భాగంగా పురంద్రీశ్వరిని ఎంపిక చేస్తారనుకున్నారంతా. కానీ చివరకు ఓంబిర్లా స్పీకర్ అయ్యారు. దీంతో ఇప్పట్లో చిన్నమ్మకు ఏ పదవి కేంద్ర ప్రభుత్వంలో లేనట్లేనని ఆమె సన్నిహితులు ఆవేదన చెందుతున్నారు. తర్వాత మంత్రి వర్గ విస్తరణ జరిగితే అవకాశముంటుందన్న ఆశతో ఉన్నామని వారంటున్నారు. అయితే అక్కడ ఉన్న మోదీ, అమిత్ షా లెక్కలు వేరుగా ఉంటాయి. అందుకే పురంద్రీశ్వరికి పదవి అనేది ఈ దఫా దొరకడం దుర్లభమనేని అన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. అతి గా ప్రచారం జరిగి.. చివరకు పురంద్రీశ్వరికి ఏ పదవి దక్కకపోవడంతో ఆమె అనుచరులు నిరాశకు గురయ్యారు.

# డివిజన్ ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

✍ జయభేరి, ఉప్పల్ :

చిల్కానగర్ డివిజన్లోని ధర్మ పురి కాలనీలో 14 లక్షల వ్యయంతో సిసి రోడ్ పనులు ప్రారంభం. చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో 14 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. డివిజన్లోని అన్ని కాలనీలో బస్తీల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ దశలవారిగా ప్రణాళిక బద్ధంగా డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నామని ఇందులో భాగంగా ధర్మపురి కాలనీ సిసి రోడ్డుని శుక్రవారం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ధర్మపురి కాలనీలోని సాయిబాబా దేవాలయం అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయం అని డివిజన్లోని ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయానికి వస్తూ ఉంటారని వారందరి సౌకర్యార్థం నూతన సిసి రోడ్డు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చిలుక నగర్ డివిజన్ ని ఉప్పల్ నియోజకవర్గంలోనే



నంబర్ వన్ డివిజన్ గా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సీనియర్ నాయకులు, ఉద్యమ నాయకులు, మహిళ నాయకురాలు, ధర్మపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జిహెచ్ఎంసి నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు

✍ జయభేరి, ఉప్పల్ :

జిహెచ్ఎంసి నూతన కమిషనర్ గా నియమితులైన ఐఏఎస్ అధికారిని ఆమ్రపాలి కాటని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో చిలుక నగర్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, HB Colony డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, BRS పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్ ,ఆకుల మహేందర్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, జెట్ట కిషోర్, సుక్క కిరణ్, నిరంజన్ చారి, రామ్ రెడ్డి, కంచర్ల సోమీ రెడ్డి, కాలేరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పనస పండ్ల మధ్యలో గంజాయి

- అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న పోలీసులు
- ఓ బొలేరో.. కారు ను స్వాధీనం చేసుకున్న పోలీసులు



✍ జయభేరి, జూన్ 28:

తెలివిగా పనస పండ్ల మధ్యలో గంజాయిని తరలిస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమీప ప్రాంతాల నుండి కరీంనగర్ వైపు ఓ బొలేరో వాహనంలో గంజాయి తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి కరీంనగర్ హైదరాబాద్ రాజీవ్ రహదారి లో మేడ్చల్ ఎస్వోటీ, శామీర్ పేట్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఏపీ 39 యూయూ 4550 నంబరు గల బొలేరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా పనసపళ్ళ లోడుతో గంజాయిని తరలిస్తున్నారని గుర్తించారు. అంతేకాకుండా గంజాయి తరలిస్తున్న ఈ బొలేరో వాహనాన్ని అనుసరిస్తున్న మరో కారుతో పాటు పెద్ద మొత్తంలో గంజాయి, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- కౌన్సిలర్ మల్లికార్జున్



✍ జయభేరి, మేడ్చల్ :

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, మొక్కలను నాటి వాటిని సంరక్షించినప్పుడే భావితరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించగలమని కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గుండ్లపోచంపల్లిలో విద్యుత్ ఏఈ వెంకటేష్ గౌడ్ తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కౌన్సిలర్ మల్లికార్జున్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. చెట్లను పెంచడం ద్వారా భావితరాలకు కాలుష్యరాహిత సమాజాన్ని అందిగలమన్నారు. స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటుకు మొక్కలు నాటి కాపాడుకోవాలన్నారు. ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడ అహ్లాదకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ప్రకృతి మనకు ఎంత ముఖ్యమైనదని, ప్రకృతి తరువాతనే జీవకోటి భూమిపైకి వచ్చిందన్న విషయాన్ని చరిత్ర చెప్పిన సత్యమని అన్నారు. భూ మండలంపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.

## జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతున్న మండల నాయకులు



✍ జయభేరి, చందంపేట :

చందంపేట లో గల భూముల ధరణి రిజిస్ట్రేషన్ లో ఉన్న సమస్యల గురించి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో మాట్లాడుతున్న ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్ జరుపుల లోక్య నాయక్ బద్దెల సత్యనారాయణ భరత్ తదితర నాయకులు ఉన్నారు.



## రుణమాఫీపై కేబినెట్ ఆమోదం

- డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

✍ జయభేరి, డిండి :

మండల పరిధిలో ఉన్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుండి ఆయకట్ట ప్రాంతానికి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ, ప్రాజెక్టు అధికారి ఈఈ శ్రీధర్ రావుతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ.. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీపై ఇప్పటికే కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీముఖ్య ఉద్దేశమని అన్నారు.మాట ఇస్తేమడమతిప్పనినాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,మల్లికార్జునఖర్గే,రేవంత్ రెడ్డి అని గుర్తుచేశారు.ఇచ్చినమాటప్రకారంరూ.2లక్షలరుణమాఫీచేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని,గత ప్రభుత్వం 11డిసెంబర్ 2018 వరకు కటాఫ్ తేదీతో రుణమాఫీ చేస్తుందని అన్నారు.12డిసెంబర్ 2018నుంచి 9డిసెంబర్ 2023 మధ్యకాలంలో రుణాలు తీసుకున్న రైతులకురుణమాఫీచేయాలనినిర్ణయించారనిఅన్నారు.రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరమవుతోందని, అయినప్పటికీ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయాలని నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియాకు ప్రభాకరరావు..?


సిట్ అధికారులు సిద్ధంగా ఉన్నారు. అయితే, అనారోగ్యం కారణంగా వీసా గడువును ప్రభాకర్ రావు పెంచుకునే అవకాశాలూ లేకపోలేవు. ఇందుకోసం ఆయన ప్రయత్నిస్తున్నట్టూ తెలుస్తున్నది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫోన్ ట్యాపింగ్ కేసు కలకలం రేపింది. ఎస్ఐబీ పోలీసులు అసాంఘిక శక్తులపై నిఘా పెట్టడం కంటే కూడా వేరే వారిపై నిఘా పెట్టినట్టు ఆరోపణలు వచ్చాయి. అప్పటి ప్రభుత్వ పెద్దలు రాజకీయ ప్రత్యర్థులపై నిఘా కోసం, ఎన్నికల్లోనూ ప్రత్యర్థులకు అడ్డంకులు సృష్టించడానికి వీరిని ఉపయోగించినట్టు వార్తలు ఉన్నాయి. అంతేకాదు, వ్యాపారవేత్తలు, ప్రైవేటు వ్యక్తుల జీవితాల్లోకి కూడా ఫోన్ ట్యాపింగ్ చేసి పలువురు పోలీసు అధికారులు తొంగిచూసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఫోన్ ట్యాపింగ్ కేసు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఈ కేసులో ప్రధాన నిందితుడిగా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు ఉన్నారు. మరికొంత కాలం అమెరికాలోనే చికిత్స తీసుకోవాల్సి ఉంటుందని, ఆ తర్వాత తెలంగాణకు తిరిగి వచ్చి దర్యాప్తునకు సహకరిస్తానని ఆయన సన్నిహితులకు చెప్పినట్టు వార్తలు వచ్చాయి. కానీ, ఆయన తిరిగి రాలేదు. ఈ నేపథ్యంలోనే ప్రభాకర్ రావును విదేశీ దర్యాప్తు సంస్థల సహాయంతో పట్టుకుని స్వదేశానికి తీసుకురావాలనీ పోలీసులు భావించారు. ఇందుకోసం రెడ్ కార్నర్ నోటీసులు కూడా జారీ చేశారు. ప్రభాకర్ రావును విచారించే విషయంలో పురోగతి సాధించలేకపోయారు. కోర్టులో ఆయన తరపు న్యాయవాదులు వెల్లడించిన వివరాల ప్రకారం ఈ రోజు ఆయన ఇండియాకు తిరిగి రావాలి. ఒక వేళ వీసా గడువు పెంచుకుంటే.. పోలీసులు ఏం నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పటికి సస్పెన్స్.ఇది వరకే ఈ కేసులో ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్ రావులను పోలీసులు విచారించారు. ఈ విచారణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలను పోలీసులు రాబట్టారు. ఈ వ్యవహారంలో కీలక సూత్రధారిగా భావిస్తున్న ప్రభాకర్ రావు విచారణపై ఉత్కంఠ నెలకొంది.


## ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి చిన్నారి మృతి

- శామీర్ పేట మండలం హకింపేట్ పరిధిలో ఘటన
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

✍ జయభేరి, జూన్ 28:

బ్రతుకుదెరువు కోసం నగరానికి వచ్చిన ఓ కుటుంబాన్ని విధి వక్రీకరించింది. ప్రమాదవశాత్తూ నీటి గుంతలో పడి ఓ చిన్నారి మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ప్రాంగణంలో చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కుశావ్ కుటుంబం బ్రతుకు దెరువు నిమిత్తం గత కొన్ని రోజుల





క్రితం హాకింపేట లోని స్పోర్ట్స్ స్కూల్ ప్రాంగణంలోని నర్సరీలో విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి మానవ్ అనే 2నెలల చిన్నారి ఉంది. రోజు వారి మాదిరిగా కూశావ్ కుటుంబ సభ్యులు పనిలోనిమగ్నం అవగా ఆడుకుంటున్న చిన్నారి పక్కనే ఉన్న గుంత వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చిన్నారి మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## రానున్న రోజుల్లో మరింత సమిష్టిగా శ్రమించాలి

- దేవరకొండ, చందంపేట, కొండ మల్లపల్లి, గుడిపల్లి, పెద్దవూర, పోలీసు స్టేషన్ లను సందర్శించి పరిశీలించిన నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ IPS

✍ జయభేరి, దేవరకొండ/ చందంపేట :

దేవరకొండ, చందంపేట, కొండ మల్లేపల్లి, గుడిపల్లి, పెద్దవూర, పోలీసు స్టేషన్ లను శుక్రవారం సందర్శించి పరిశీలించి సిబ్బంది పని తీరు, వివరాలు, అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ల పరిసరాలు, పరిధిలోని స్థితిగతులు, పోలీస్ స్టేషన్ రికార్డుల వివరాలు,క్రైమ్ రేటు, శాంతి భద్రతలకు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు గురించి తీసుకుని.. నల్లగొండ జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్ కు



వచ్చే ప్రజలతో గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. రానున్న రోజుల్లో మరింత సమిష్టిగా శ్రమించాలి. గ్రామస్థాయిలో పరిస్థితుల



ను లోతుగా అధ్యయనం చేయాలి. సమస్యలు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. గ్రామాలలో సమస్యలకు కారణమయ్యే వారిని గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి. గ్రామాలు ప్రశాంతంగా కొనసాగేలా ప్రజలను సమాయత్తం చేయాలి అని పేర్కొన్నారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ గిరి బాబు, సిఐలు సురేష్, ధనంజయ, ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మానవ సేవ మాధవసేవ

- ఇరగదిండ్ల శ్రీశైలం

జయభేరి, చందంపేట :

చందంపేట మండల కేంద్రం మానవ సేవయేమాధవ సేవ అన్నారు పెద్దలు. సేవ చేయాలన్న బుద్ధి పుట్టడం కూడా పూర్వజన్మ సుకృతమే. ఎంతో సుకృతం ఉంటే కానీ ఆ భావం మనలో చిగురించదు. సేవ, దానం చేస్తే పుణ్యం వస్తుందని పెద్దలు ఎప్పుడో చెప్పారు సేవ, దానం, శౌచం, విజ్ఞానం లాంటివన్నీ మన వెంటే వస్తూంటాయనే సిద్ధాంతాన్ని నమ్మిన స్నేహ శీలి, మృదుస్వభావి చందంపేటకు చెందిన ఇరగదిండ్ల శ్రీశైలం. ఇతను ఇరగదిండ్ల ఎల్లయ్య యశోద ప్రథమ పుత్రుడు. తనకు ఉన్న దాంట్లో ఎంతో కొంత సహాయం చేస్తూ ఉండే గొప్ప త్యాగశీలి. ఈ సందర్భంగా శుక్రవారం చందంపేట మండల కేంద్రంలో కొంతమంది వృద్ధులకు నిత్యవసరాలు సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గతంలో వృద్ధులకు టాబ్లెట్స్ సిరప్ లు ఇచ్చి సహాయం చేసినాడు చందంపేటలో వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసి నలుగురికి ఆదర్శమయ్యారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జబ్బు శ్రీశైలం, మాతంగి దేవేందర్, ఇరగదిండ్ల బాబు సారంగి వెంకటేష్, పగిడిమర్రి రవీందర్, కోమల రామాంజనేయులు, మాతంగి శ్రీశైలం, ఓర్సు ఈద్దులు , మాతంగి రాములు, కొండ్రుపల్లి ముత్తయ్య, ఎండి అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ ఆదాయానికి గండి

- ఎంపీపీ వైయస్సార్
- గ్రామాల్లో అక్రమ నిర్మాణాలు
- మాయమైతున్న రసీదులు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



జయభేరి, ఘట్కేసర్ :

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఆదాయానికి అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో భారీగా గండి పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనుమతులకు విరుద్ధంగా వందల సంఖ్యలో ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఇకనైనా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని మీడియా ద్వారా తెలియజేశారు.

## కేసీఆర్ అరెస్టు కోసం చూస్తున్నారా..?

జయభేరి, హైదరాబాద్, జూన్ 28:

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు క్రమంగా తమిళనాడు రాజకీయాలను తలపిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక.. అధికారం కోల్పోయిన వారిని వేధించడం, కేసులు పెట్టడం, అరెస్టు చేయడం తమిళనాడులో దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే సంస్కృతి వస్తున్నట్లు కనిపిస్తోంది. 2014లో టీడీపీ అధికారంలోకి రాగా, జగన్ అరెస్ట్ అయ్యారు. దీంతో 2019 ఎన్నికల్లో జగన్ సారథ్యంలో వైసీపీ ఘన విజయం సాధించింది. దీంతో జగన్ సీఎం అయ్యారు. 2023లో జగన్ ప్రతిపక్ష నేత చంద్రబాబును అరెస్టు చేయించారు. దీంతో 2024 ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించి చంద్రబాబు సీఎం అయ్యారు. ఇక తెలంగాణలో 2014లో సీఎం అయిన కె.చంద్రశేఖర్‌రావు ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డిని అరెస్టు చేయించారు. దీంతో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు.తెలంగాణ, ఏపీ సీఎంలు ఇద్దరూ ఇప్పుడు గత ప్రభుత్వాల నిర్ణయాలపై విచారణ జరుపుతున్నారు. రేవంత్‌రెడ్డి ప్రాజెక్టుల్లో అక్రమాలు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో జరిగిన అవకతవకలపై కమిషన్లు నియమించారు. ఈ కమిషన్లు ఇప్పుడు విచారణ చేపడుతున్నాయి. అయితే కమిషన్ల నివేదిక ఆధారంగా కేసీఆర్ అరెస్ట్ అవుతారని ప్రచారం జరుగుతోందికానీ, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ మాజీ సీఎం కేసీఆర్‌ను అరెస్టు చేయకపోవచ్చన అభిప్రాయమే వ్యక్తమవుతోంది. ఎందుకంటే.. అరెస్ట్ అయిన నేతలు వరుసగా ముఖ్యమంత్రి అవుతున్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ అరెస్ట్ విషయంలో రేవంత్‌రెడ్డి పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే ఇప్పుడు కేసీఆర్‌కు ధైర్యం ఇస్తోంది. అయితే కమిషన్ విచారణ అనంతరం అరెస్ట్ అయ్యేది అధికారులే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.తెలంగాణలో ఇప్పటికే అధికారులు అరెస్టులు కొనసాగుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ అధికారులు అరెస్టు అయ్యారు. ఇక గొర్రెల పంపిణీ పథకంలోనూ కోట్ల రూపాయల అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఈ కేసులోనూ అధికారులు అరెస్ట్ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాల విచారణలోనూ అధికారులే అరెస్ట్ అవుతారని తెలుస్తోంది. ఇందులో సీఎం కేసీఆర్‌ను అరెస్టు చేయకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఐదవ పొడవైన టన్నెల్

- ఎస్ ఎల్ బిసి, ఏఎమ్ ఆర్ పి టన్నెల్ ఔట్లెట్ పనులను వెంటనే పూర్తి చేయాలి
- ఎస్ ఎల్ బిసి, ఏఎమ్ ఆర్ పి ఒకటవ టన్నెల్ ఔట్లెట్ పనులను వెంటనే పూర్తిచేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



జయభేరి, నల్గొండ:

శుక్రవారం అయన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ తో కలిసి సందర్శించారు.ముందుగా జిల్లా కలెక్టర్ టన్నెల్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు ఇంజనీర్లు,ప్రాజక్ట్ నిర్మాణం చేపట్టిన జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులతో టన్నెల్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు.ఏజెన్సీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్ కు ఎస్ఎల్బీసీ, ఏఎంఆర్పి టన్నెల్ వన్ ఔట్లెట్ పథకంపై వివరిస్తూ ప్రపంచంలోనే ఇది అతిపెద్ద ఐదవ పొడవైన టన్నెల్ అని, 10 మీటర్ల డయాతో చేపట్టిన ఈ టన్నెల్ మొత్తం పొడవు 43.93 కిలోమీటర్లు ఉందని తెలిపారు. ఈ టన్నెల్ ద్వారా 4,000 క్యూసెక్కుల నీటిని తీసుకువెళ్లే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, గరిష్టంగా 5570 క్యూసెక్కుల నీటి సామర్థ్యం ఈ టన్నెల్ కు ఉంటుందని, శ్రీశైలం ప్రాజెక్టు ఎడమకాలువ ద్వారా 1925 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో టన్నెల్ నిర్మాణం చేపట్టగా,సవరించిన అంచనాల ప్రకారం ప్రాజక్ట్ 4658.59 కోట్ల రూపాయలకు పెరిగిందని తెలిపారు. టన్నెల్ నిర్మాణ పనులు ఆలస్యం కావడానికి కారణాలను ఆయన జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ రాష్ట్ర విభజన, కరోనా తదితర కారణాలవల్ల టన్నెల్ నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన టన్నెల్ సామర్థ్యం, టన్నెల్ డయా తదితర సాంకేతిక అంశాలను జిల్లా కలెక్టర్ ,ఎస్ పి కి వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్న మన్నెవారి పల్లి ఎస్ఎల్బీసీ టన్నెల్ ఒకటవ ఔట్ లెట్ ను సందర్శించారు. ఇది చాలా ముఖ్యమైన ప్రాజెక్టు అని, అందువలన త్వరితగతన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు, జయప్రకాష్ అసోసియేట్స్ ప్రతినిధులతో కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (నక్కలగండి ప్రాజెక్టు) ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, టన్నెల్ ఏజిక్యూటివ్ ఇంజనీర్ జి జె వి సత్యనారాయణ, డి ఈ చక్రపాణి, లలిత, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవిరాజ్ తో పాటు ,జయప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ ప్రాజెక్టు ఏజెన్సీ ఏజీఎంలు దీపక్ జైన్, వీరేందర్ సింగ్, చందంపేట తహసిల్దార్ శ్రీనివాస్, చందంపేట ఎంపీపీ పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## తప్పు చేసిన వారికి అండగా ఉండలేను

- పార్టీ జెండా మోసిన ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుంది
- ఎంతటి వారైనా చట్టాలకు లోబడి ఉండాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి
- బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



జయభేరి, బాపట్ల:

తెలుగుదేశం పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల పట్టణం మూడో వార్డు తెదెపా నేతలు ఏర్పాటు చేసిన పార్టీ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఓడిపోయిన బాపట్లలో 90 వేల ఓట్లు వచ్చి, 28 వేల ఓట్లు మెజార్టీ కల్పించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఎమ్మెల్యే పదవి ఉందని మీరు అనుకుంటున్నారని కానీ ఒక సామాన్య కార్యకర్తగా మీ అందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలను మీ చెంతకు చేరుస్తానన్నారు.తాను గతంలో ఒక వ్యాపారవేత్తగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని ఎదిగే విధంగా ఆలోచన చేసేవాడినని కానీ ప్రజా ప్రతినిధిగా గెలిచిన తర్వాత బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు నడుస్తున్నానని చెప్పారు. పట్టణంలోని మూడో వార్డులో ఉన్న యానాదులకు ప్రత్యేక యానాధ కాలనీ నిర్మిస్తానని, ఒకటో వార్డు నుండి ఎనిమిదో వార్డు వరకు మంచినీరు అందించేందుకు నిర్మాణం చేపట్టి వదిలేసిన మంచినీటి ట్యాంకును త్వరలోనే ప్రారంభిస్తారని చెప్పారు. పురపాలక సంఘానికి ప్రతి సంవత్సరం 13 కోట్ల రూపాయలు ప్రజలు చెల్లించిన నగదు వస్తుందని, రానున్న రోజుల్లో మరో రెండు కోట్ల రూపాయల అదనపు రుసుము వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని చెప్పారు.పట్టణంలోని ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతోపాటు, సురక్షితమైన మంచినీరు అందిస్తానని, ప్రతి రోడ్డులో వీధిలైట్లు వెలిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో అక్రమ కట్టడాలకు వైసీపీ ప్రజా ప్రతినిధులు అండగా నిలిచారని,అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలపై త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,రోడ్డు ప్రమాదాల నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించని వారికి పోలీసులు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారన్నారు.హెల్మెట్ పెట్టుకోకపోతే పోలీసులు ఎవరైనా ఆపితే అటువంటి వారికి నేను సిఫారసు కూడా చేయనని చెప్పారు.చట్టాలకు విరుద్ధంగా నడిచే వారికి తాను అండగా నిలవనని చట్టాలకు లోబడి ఉండే వారికే అండగా నిలుస్తానన్నారు. ప్రజా ప్రతినిధిగా తాను ఏదైనా తప్పు చేస్తే ప్రజలు నిలదీయాలని కోరారు.అనంతరం పట్టణ మాజీ కార్యదర్శి బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలోనే మూడో వార్డులో అభివృద్ధి జరిగిందని, వైసిపి పాలనలో మురుగు కాలువలు కూడా శుభ్రం చేయలేదన్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నామని చెప్పారు.

## నెక్స్ట్ టార్గెట్ గంగుల కమలాకర్

జయభేరి, కరీంనగర్, జూన్ 28:

ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ విలవిలలాడుతున్నది. హస్తం పార్టీ గూటికి చేరుతున్న ఎమ్మెల్యేలతో బలహీన పడుతున్నది. దీంతో మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పై ఫోకస్ పెట్టింది. బీసీ ఎమ్మెల్యేకు గాలం వేసిందా.. ఉచ్చులోకి లాగేందుకు రాయబారాలు పంపిందా ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే పార్టీ మార్పు ప్రచారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇచ్చిన వివరణ ఏంది ఏంటి ఆ కథ.మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలంగాణ పాలిటిక్స్ లో పరిచయం అక్కర్లేని నేత. అందరికీ సుపరిచితుడు. కరీంనగర్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. వెలమల కోటాలో పాగా వేసిన బీసీ నేతగా చరిత్ర సృష్టించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈయన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు డైరెక్ట్ గా విపక్షాలపై విరుచుకుపడేవారు. రివర్స్ అటాక్ చేస్తే అదే స్థాయిలో తిప్పి కొట్టేవారు. నాలుగో సారి ఎమ్మెల్యే గెలిచిన తర్వాత సైలెంట్ అయ్యారు. అప్పట్లో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటు వ్యాఖ్యలు చేసి అందరూ దృష్టిని ఆకర్షించారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే ఈ ఎమ్మెల్యే స్వరం మూగపోయింది. కాంగ్రెస్ గాలిని తట్టుకొని బీఆర్ఎస్ వ్యతిరేకతను అధిగమించి ఎమ్మెల్యేగా బండి సంజయ్ పై తక్కువ మెజార్టీతో విజయం సాధించారు. 2023లో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో టెన్షన్ లో పడ్డారు. ఎంతైనా మంత్రిగా పనిచేసిన నేత. ఆ దర్పం వేరు. కనుసైగలతో అధికారులను ఆదేశిస్తే ఆగమేఘాలమీద పనులు జరిగేవి. కాలం ఎప్పటికీ ఒకేలా ఉండదు. బండ్లు ఓడలు ఓడలు బండ్లు అన్నట్లు కాలం సాగుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆరు నెలలుగా గంగుల సైలెంట్ అయ్యారు. పార్టీ మారుతారు అని ప్రచారం జరుగుతోంది.వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అప్పట్లో దీన్ని గంగుల కొట్టిపారేశారు. ఎన్నికల ముగిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ పై దృష్టి పెట్టారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో తొలి వికెట్ పడగొట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అత్యంత సన్నిహితుడు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. నెక్స్ట్ టార్గెట్ గంగుల కమలాకర్ అని పొలిటికల్ సర్కిల్లో టాక్ నడుస్తున్నది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత గంగుల ముభావంగా ఉంటున్నారు. పార్టీ మారతారని ప్రచారం జరిగింది. కరీంనగర్లో గంగుల అనుచరులపై భూకబ్జా కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే కొందరు జైలుకెళ్లారు. ఎక్కడ డైరెక్ట్ గా చెప్పలేదు. ఇంటర్నల్ సర్కిల్లో టాక్ నడిచింది. చేరికలపై ప్రస్తావించిన కార్పొరేటర్లతో ఆగస్టులో ఏదైనా జరగవచ్చు అని చెప్పారట. తెలంగాణ పటిష్టతపై బిజెపి ఆలోచన ఎలా ఉందో తెలియదని, రెండు నెలల వరకు ఆగుదామని చెప్పినట్లు పొలిటికల్ సర్కిల్లో వినిపించింది. ఇదే సమయంలో కాంగ్రెస్ కి వెళ్తే కొత్తగా ఒరిగేదేమి ఉంటుందని నిర్వేదం వ్యక్తం చేశారట. అందులోకి వెళ్లిన మంత్రి పదవి ఇవ్వరు కదా అని కార్యకర్తల సమావేశంలో ప్రస్తావించడం గమనించదగ్గ విషయం.ఇటీవల మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఒక మాజీ మంత్రి కాంగ్రెస్ లోకి వస్తారని మీడియా చిట్ చాట్ లో హింట్ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో గెలిచిన మాజీ మంత్రులు ఇద్దరే. అందులో ఒకరు కేటీఆర్ మరొకరు గంగుల కమలాకర్. గంగుల కాంగ్రెస్ లో చేరుతారని ప్రచారం బలంగా జరిగింది. ఇటీవల కార్పొరేటర్లను తీసుకొని ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కలిశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడవద్దని, భవిష్యత్ మనదేనని భరోసా కల్పించారు కేసీఆర్. ఆ తర్వాత కూడా పార్టీ మారే అంశంపై ప్రచారం ఆగలేదు. కాంగ్రెస్కు చెందిన కీలక నేత కరీంనగర్ కు వస్తే గంగుల కమలాకర్ ఇంట్లోనే భోజనం చేసేవారని, దీంతో గంగులను కాంగ్రెసులోకి ఆహ్వానించేందుకే సీఎం రేవంత్ రెడ్డి రాయబారం పంపారనే చర్చ సాగింది ఈనెల 23న కేసీఆర్ ను కలిసిన తర్వాత గంగుల వారం రోజులపాటు ఫారిన్ టూర్ వెళ్లారు.

## మాజీ ప్రధాని పీవీ నర్సింహ రావు జయంతి ఉత్సవాలు

జయభేరి, హైదరాబాద్ జూన్ 28:

భారత రత్న, మాజీ ప్రధాని పీవీ నర్సింహ రావు 103 వ జయంతి ఉత్సవాలు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ పీవీ మార్గ్ లోని జ్ఞాన్ భూమిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరై పీవీ ని ఘనంగా స్మరించుకున్నారు. జ్ఞాన భూమి ని సందర్శించి పీవీ నర్సింహా రావుకు ఘనంగా నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, హై కోర్ట్ జడ్జి NV శ్రవన్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కరే వేణుగోపాల్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, బీసీ కమీషన్ చైర్మన్ కృష్ణ మోహన్ రావు, పీవీ కుమార్తె, ఎమ్మెల్సీ వాణి దేవి, కుమారుడు పీవీ ప్రభాకర్ రావు, జీహెచ్ ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి కాటా, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ హనుమంత రావు, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి కోదండ రామ్, వీ. హనుమంత రావు, తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ సీబీఎస్ఈ కార్యాలయం సీజ్

జయభేరి, రంగారెడ్డి:

రంగా రెడ్డి జిల్లా... ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్తినాపురం డివిజన్లో జెడ్పీ రోడ్ లో గల శ్రీ చైతన్య స్కూల్ లో సీబీఎస్ఈ సిలబస్ లేకుండా అడ్మిషన్స్ చేశారంటూ బీసీ యువజన సంఘం నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న విద్యాశాఖ అధికారులు సీబీఎస్ఈ కార్యాలయాన్ని సీజ్ చేశారు. స్టేట్ గవర్నమెంట్ అనుమతి తీసుకొని సీబీఎస్ఈ సిలబస్ అనుమతి లేకుండానే మా దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజు రూపేనా తీసుకున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ని విద్యార్థిని తల్లిదండ్రులు నిలదీశారు. మరోవైపు విద్యాశాఖ అధికారులు కూడా సీబీఎస్ఈ సిలబస్ లేదంటూ నోటీసులు కూడా గోడలకు అందించడం జరిగింది. తల్లిదండ్రులు మాత్రం మాకు ఇలాంటి విషయాలు ఏమీ చెప్పకుండా మా పిల్లల భవిష్యత్తుతో స్కూల్ యాజమాన్యం చెలగాట మారుతుంది అంటూ ఆందోళనకు దిగారు. కాగా బీసీ యువజన సంఘం నేతలు మాత్రం ఈ స్కూల్ని వెంటనే సీజ్ చేయాలంటూ దీనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం నేతలు ఆరోపిస్తున్నారు.

## పీవీకి నివాళులర్పించిన మంత్రి పొన్నం

జయభేరి, హుస్నాబాద్:

హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో మాజీ ప్రధాని, భారత రత్నా పీవీ నరసింహారావు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు , కార్యకర్తలు పాల్గోన్నారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ , హుస్నాబాద్ నియోజకవర్గ ముద్దు బిడ్డ పీవీ నరసింహారావు. ఈదేశానికి ,ప్రపంచానికి ఎంతోపేరు తెచ్చిన వ్యక్తి. వారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్న. వంగర లో జన్మించిన వ్యక్తి పీవీ నరసింహారావు. పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా భూ సంస్కరణలు , ఆర్థిక సంస్కరణలు తేవడం వల్ల ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది.. వారు చూపిన మార్గదర్శకంలో మేమంతా నడవాలని కోరుకుంటున్న. నవోదయ ,కేంద్రీయ విద్యాలయాల తెచ్చి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెచ్చిన వ్యక్తి.. విద్యకు ప్రాధాన్యత తెచ్చిన వ్యక్తి. అయన దేశ ప్రధానిగా చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని అన్నారు.



# ఒక్క రోజే 525

- చెన్నై టెస్టులో భారత్ రికార్డు స్కోరు
- షఫాలీ వర్మ డబుల్ ధమాకా
- స్మృతి మంధాన శతకం
- భారత్, దక్షిణాఫ్రికా ఏకైక టెస్టు
- టెస్టులలో ఇదే అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ. అన్నాబెల్ (ఆసీస్ 248 బంతుల్లో) రికార్డును షఫాలీ బ్రేక్ చేసింది.

భారత మహిళల క్రికెట్ లో 'లేడీ సెహ్వాగ్' అన్న గుర్తింపు దక్కించుకున్న యువ ఓపెనర్ షఫాలీ వర్మ (197 బంతుల్లో 205, 23 ఫోర్లు, 8 సిక్సర్లు) అందుకు తగ్గట్టుగానే టెస్టులలో రికార్డు ద్విశతకంతో మెరిసింది. చెన్నై వేదికగా దక్షిణాఫ్రికాతో శుక్రవారం నుంచి మొదలైన ఏకైక టెస్టు తొలి రోజే బౌండరీలు, సిక్సర్ల మోత మోగించి టెస్టులలో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీని నమోదు చేసింది. కెరీర్‌లో అత్యద్భుత ఫామ్‌లో ఉన్న స్మృతి మంధాన (161 బంతుల్లో 149, 27 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి రికార్డు భాగస్వామ్యం (292) నెలకొల్పడంతో తొలి రోజు భారత్ 98 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 525 పరుగుల భారీ స్కోరు సాధించి తొలిరోజే తిరుగులేని స్థానంలో నిలిచింది. కెరీర్‌లో ఐదో టెస్టు ఆడుతున్న షఫాలీ, సీనియర్ బ్యాటర్ స్మృతి ఆది నుంచే సఫారీ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఏడో ఓవర్లో బౌండరీతో షఫాలీ బౌండరీల మోతకు శ్రీకారం చుట్టింది. డీక్లర్క్ 9వ ఓవర్లో రెండు ఫోర్లతో మంధాన కూడా అదే బాటలోకి వచ్చింది. తొలి సెషన్‌లోనే ఈ ఇద్దరూ అర్ధ సెంచరీలు పూర్తిచేసి క్రీజులో నిలదొక్కుకున్నారు. 38 ఓవర్ ఆఖరి బంతికి షఫాలీ 113 బంతుల్లోనే షఫాలీ తన టెస్టు కెరీర్‌లో తొలి శతకాన్ని పూర్తి చేయగా మరుసటి ఓవర్ తొలిబంతికి మంధాన మూడంకెల స్కోరు చేసింది. గడిచిన ఐదు అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆమెకు ఇది నాలుగో సెంచరీ.

శతకాల తర్వాత ఈ జోడీ పోటీపడి బౌండరీలు బాదారు. ఓవర్‌కు ఒక్క ఫోర్‌కు తగ్గకుండా వీరి జోరు సాగింది. డెర్క్‌సెన్ 49వ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు బాదిన మంధానను టక్కర్ 52వ ఓవర్లో ఔట్ చేయడంతో రికార్డు భాగస్వామ్యానికి తెరపడింది. రెండో సెషన్‌లో షఫాలీ, మంధాన దూకుడుతో 32 ఓవర్లలోనే భారత్ 204 పరుగులు పిండుకోవడం విశేషం. మంధాన నిష్క్రమించినా జెమీమా రోడ్రిగ్స్ (55)తో కలిసి షఫాలీ జోరు కొనసాగించింది. 180లలోకి వచ్చాక టక్కర్ వేసిన 73వ ఓవర్లో 2 సిక్సర్లు బాదింది. మూడో బంతికి సింగిల్ తీసి ద్విశతకాన్ని పూర్తిచేసింది. ఈ క్రమంలో మిథాలీరాజ్ తర్వాత డబుల్ సెంచరీ చేసిన రెండో భారత బ్యాటర్‌గా షఫాలీ నిలిచింది. ఆఖర్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (42 నాటౌట్), రిచా(43 నాటౌట్) దూకుడుగా ఆడటంతో భారత్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. షఫాలీస్మృతి నమోదు చేసిన భాగస్వామ్యం (292) టెస్టులలో అత్యధిక ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్. గతంలో ఈ రికార్డు పాక్ బ్యాటర్లు సాజిదాకిరణ్ (వెస్టిండీస్‌పై 241) పేరిట ఉండేది. భారత్ తరఫున ఇదే అత్యధికం కాగా ప్రపంచ క్రికెట్ లో ఏ వికెట్‌కు అయినా ఇది రెండో అత్యుత్తమం.

మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో ఒకరోజు అత్యధిక పరుగులు చేసిన జట్టుగా భారత్ రికార్డులకెక్కింది. 1935లో ఇంగ్లండ్ (కివీస్‌పై 431/2) ఈ ఘనత నమోదుచేసింది. ఇదే రోజు న్యూజిలాండ్ సైతం 44 రన్స్ చేసింది. అయినా ఇరుజట్లు కలిసిచేసింది (475) భారత్ కంటే తక్కువే. పురుషుల క్రికెట్‌లో సైతం ఒకరోజు అత్యధిక పరుగులు చేసిన జాబితాలో శ్రీలంక పేరిట ఉన్న (బంగ్లాదేశ్‌పై 509) రికార్డు కనుమరుగైంది.

2008 మార్చి 28, భారత్ దక్షిణాఫ్రికా మధ్య ఇదే చెన్నై వేదికగా జరిగిన టెస్టులో వీరేంద్ర సెహ్వాగ్ 194 బంతుల్లోనే ట్రిపుల్ సెంచరీ (319) చేశాడు. వ్యక్తిగత స్కోరు 190లలోకి వచ్చాక సిక్సర్ బాదాడు. భారత్‌కు పురుషుల విభాగంలో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ రికార్డు ఇప్పటికే అతడిదే. 2024, జూన్ 28న షఫాలీ సైతం ఇవే ఘనతలు నమోదు చేయడం విశేషం.

**సంక్షిప్త స్కోర్లు:**
భారత్: 98 ఓవర్లలో 525/4 (షఫాలీ 205, మంధాన 149, టక్కర్ 2/141, డీక్లర్క్ 1/60)



# ఎక్సర్‌సైజ్ @55

వ్యాయామం చేయాలి అన్నది కొందరికి జీవితకాల లక్ష్యంగా మిగిలిపోతుంది. చిన్న వయసులో కాలేజీ, ఆ తర్వాత ఆఫీసు, ఇంకాస్త ముందుకెళితే పెండ్లి, పిల్లలు,స్కూళ్లు... తిరిగి చూసుకునే సరికి యాభయ్యో పడిలో పడిపోతారు చాలామంది ఆడవాళ్లు. ఆ తర్వాత క్రమం తప్పని వ్యాయామం అన్నది ఓ కలలా కనిపిస్తుంది. కానీ, ఇది అస్సలు వాస్తవం కాదంటున్నారు ఆరోగ్యనిపుణులు. సగం జీవితంలో వ్యాయామం మొదలుపెట్టి సంపూర్ణ జీవితానికి హామీ ఇవ్వొచ్చని చెబుతున్నారు. ఇటీవలి ఓ అధ్యయనం వెల్లడించిన ఆ ఆరోగ్య రహస్యాన్ని మనమూ తెలుసుకుందాం!

మనిషి ఆరోగ్యంగా ఆనందంగా జీవితాన్ని గడపాలంటే ఏం చేయాలి అన్నది... ఎప్పుడూ ఆసక్తికర అంశమే. దీనికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా నిరంతరం పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. తాము చేసిన అధ్యయనాల సారాంశాన్ని వాళ్లంతా ఎప్పటికప్పుడు జనానికి చేరవేస్తూనే ఉంటున్నారు. వాటి ఆధారంగా మనుషుల జీవితాల్లోనూ అనేకానేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి కూడా. అయితే, ఇటీవల పీఎల్ఓఎస్ మెడిసిన్ అనే మెడికల్ జర్నల్ ప్రచురించిన అధ్యయనం ఒక ఊహించని అంశాన్ని బయటపెట్టింది.

మహిళలు తమ 55వ సంవత్సరంలో కూడా రోజువారీ వ్యాయామాన్ని ప్రారంభించవచ్చనీ, అది వార్ధక్య సమస్యల్ని దూరం చేసి, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఎంతగానో తోడ్పడుతుందన్నది దాని సారాంశం. ఇందుకోసం స్త్రీలు వారానికి సగటున 150 నిమిషాల పాటు వర్కవుట్ చేయాలని సూచించింది. వారమంతా క్రమం తప్పకుండా కనీసం ఇన్ని నిమిషాలు వ్యాయామం చేయడం వల్ల అత్యధిక ఫలితాలను సాధించవచ్చని వెల్లడించింది. అలాగే 45 నుంచి 50 ఏండ్ల మధ్య ప్రారంభించినా దీర్ఘకాలంలో గొప్ప ప్రభావం ఉంటుందని కూడా చెప్పింది. రోజువారీ వ్యాయామం అన్నది ఎంతముందు ప్రారంభిస్తే అంత మంచిదే అయినా, 55 ఏండ్లకు మొదలుపెట్టడం అన్నది కూడా కసరత్తులు ప్రారంభించడానికి చక్కని ప్రభావవంతమైన వయసు అని తేల్చింది.

వారానికి 150 నిమిషాల వ్యాయామం ఎలా చేయవచ్చు అన్నదాన్ని ఆరోగ్య నిపుణులు కొన్ని విభాగాలుగా సూచించారు. మోస్తరు నుంచి కష్టతరమైన ఏరోబిక్ కసరత్తులు, కండరాలను పటిష్ఠం చేసే వ్యాయామాల కలబోతగా దీన్ని రూపొందించుకోవాలి. వేగవంతమైన నడక (బ్రిస్క్ వాకింగ్), సైక్లింగ్, వాటర్ ఏరోబిక్స్, డబుల్ టెన్నిస్‌లాంటివి మోస్తరు నుంచి కష్టతరమైన వ్యాయామాల కిందకి వస్తాయి. బరువులు ఎత్తడం, చున్నీ లేదా టవల్‌లాంటి వాటితోనూ చేయగల బ్యాండ్ ఎక్సర్‌సైజులు, స్క్వాట్‌లు, పుష్‌అప్‌ల లాంటివి కండరాలను బలోపేతం చేసేవాటి కిందకి వస్తాయి. రోజూ అరగంట పాటు కాస్త కష్టమైన ఎక్సర్‌సైజులు అయిదు రోజులపాటు చేసి, మరో రెండు రోజులు కండరాలకు సంబంధించిన వ్యాయామం చేయడం ద్వారా మరింత మంచి ఫలితాలను అందుకోవచ్చు. దీనివల్ల గుండె ఆరోగ్యానికి మేలు జరగడమే కాదు మిగతా శరీరమూ దృఢంగా తయారవుతుంది.

**వీటితో జాగ్రత్త**

శారీరక శ్రమ పెంచుకోవాలని అనుకున్నప్పుడు హృదయ సంబంధ సమస్యలు ఉన్నవాళ్లు తప్పక నిపుణులను సంప్రదించాలి. ఎలాంటి వ్యాయామాలు చేయవచ్చో తెలుసుకోవాలి. కీళ్ల నొప్పులు, ఆస్టియోపోరోసిస్‌లాంటి ఎముకల సమస్యలు ఉన్నవాళ్లు ఈత, సైక్లింగ్‌లాంటి తక్కువ ఒత్తిడి కలిగించే వ్యాయామాలు ఎంచుకోవాలి. క్రమంతప్పని వ్యాయామం మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుతుంది. కానీ, ఎప్పటికప్పుడు దాని స్థాయులను పరిశీలిస్తూ వ్యాయామాలు చేయాలి. దీర్ఘకాలిక నడుమునొప్పిలాంటివి ఉన్నప్పుడూ నిపుణుల సలహా తప్పనిసరి!





# బ్లూ ఎకానమీలో అంతులేని అవకాశాలు

- భారతదేశం యొక్క మొట్టమొదటి బ్లూ ఎకానమీ పాలసీ ని కేంద్ర ప్రభుత్వం త్వరలో ప్రకటించనుంది : ప్రఫుల్ తలేరా, మారిటైమ్ రీసెర్చ్ సెంటర్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు, బ్లూ ఎకానమీలో నిపుణుడు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 28:**

యంగ్ FICCI లేడీస్ ఆర్గనైజేషన్ (YFlO) బ్లూ ఎకానమీలో అంతులేని అవకాశాలపై ఒక ప్రత్యేకమైన సెషన్‌ను నిర్వహించింది. "బియాండ్ హారిజన్స్: ఎ మెరైన్ ఒడిస్సీ టు ఎండ్‌లెస్ పాసిబిలిటీస్" పేరుతో జరిగిన సెషన్, మహాసముద్రాలు, సముద్రాలకు సంబంధించిన ఆర్థిక కార్యకలాపాలను "ది బ్లూ ఎకానమీ" గురించి అంతర్దృష్టిని ఇచ్చింది. ఈ అంశంపై ముగ్గురు ప్రముఖ వక్తలు మాట్లాడారు. బ్లూ ఎకానమీలో నైపుణ్యం కలిగిన మారిటైమ్ రీసెర్చ్ సెంటర్ యొక్క పాలక మండలి సభ్యుడు ప్రఫుల్ తలేరా కూడా ఉన్నారు. మారిటైమ్ రీసెర్చ్ సెంటర్ (MRC) లాభాపేక్ష లేనిది మరియు సముద్ర గర్భంలో ఉండే పెక్కు అంశాల పట్ల అవగాహన కోసం ఏర్పాటుచేయబడియేన్ ఫౌండేషన్ మరొక వక్త కెప్టెన్ దిలీప్ దోండే, నౌకాయానంలో భూగోళాన్ని ఒంటరిగా, సహాయం లేకుండా ప్రదక్షిణ చేసిన మొదటి భారతీయుడు. కెప్టెన్ దిలీప్ దొండే విశ్రాంత నేవీ ఆఫీసర్. మూడో వక్తగా హైదరాబాద్‌కు చెందిన మన సొంత తెలుగు మహిళ ఐశ్వర్య బొడ్డపాటి, భారత నావికాదళంలో 10 ఏళ్ల పాటు సేవలందించి INSV తారిణిలో భూగోళాన్ని చుట్టి వచ్చిన ప్రపంచంలోనే మొట్టమొదటి అంతా మహిళా సైనిక బృందంలో భాగమైన ఆమె. ఎనిమిదిన్నర నెలల్లో భూగోళాన్ని చుట్టి చరిత్ర సృష్టించిన భారత నావికాదళానికి చెందిన ఆరుగురు సభ్యుల అందరూ మహిళల బృందంలో ఆమె భాగం.

అతిథి వక్తలలో ఒకరైన ప్రఫుల్ తలేరా, బ్లూ ఎకానమీలో నిపుణుడు. 150 మంది జాజరైన YFLO సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రపంచంలో ఈదేశం కు ఒక విశిష్టత భారత దేశానికి ఉంది. అదేంటంటే మనదేశం పేరుతో ఒక సముద్రానికి పేరు ఉండడం (ఇండియన్ ఓషన్). మహాసముద్రం "హిందూ మహాసముద్రం" అని పేరు పెట్టబడిన ఏకైక దేశం మనమేనని అన్నారు. మన దేశంపై చివరగా దాడి చేసిన బ్రిటిష్ వారు సముద్రం గుండా వచ్చి భారతదేశాన్ని ఆక్రమించారు. అజ్మల్ కసబ్ కూడా సముద్ర మార్గం నుండి వచ్చి మనదేశం లో విధ్వంసం సృష్టించాడు. ముఖ్యంగా భౌగోళికరాజకీయ పరిస్థితులలో ఎప్పటికప్పుడు మారుతున్న దృష్టాంతంలో సముద్రం నుండి ముప్పు పెద్దదిగా ఉంది. కాబట్టి, మనము బ్లూ ఎకానమీ గురించి అవగాహన పెంచుకోవాలి. మన జలాలను మనం అర్థం చేసుకోవాలి. నీటి అడుగున ఉపయోగించే డ్రోన్లు కూడా ఉన్నాయి. అటువంటి పరిస్థితిని ఎదుర్కోవడానికి మనం సన్నద్ధం కావాలి అని ఆయన అన్నారు. భారతదేశానికి బ్లూ ఎకానమీ పాలసీ అవసరం. ఒక దేశంగా, మా బ్లూ ఎకానమీ ప్రయత్నాలను పెంచడానికి మనదేశం అనేక విధానాలను ప్రారంభించింది. 2021లో సముద్ర ఆర్థిక వ్యవస్థ యొక్క GDP సహకారాన్ని పెంపొందించడం, తీర ప్రాంత వర్గాల జీవితాలను మెరుగుపరచడం, సముద్ర జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం లక్ష్యంగా ముసాయిదా నేషనల్ పాలసీ ఫర్ బ్లూ ఎకానమీ రూపొందించబడింది. ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ దేశం కోసం బ్లూ ఎకానమీపై జాతీయ విధానాన్ని ఖరారు చేస్తోంది. ప్రధాన మంత్రి భారతదేశంలో మొట్టమొదటిసారిగా బ్లూ వాటర్ పాలసీని త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉంది. నాకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా, గత ఐదేళ్లుగా టాస్క్‌ఫోర్స్ పని చేస్తున్న సంగతి నాకు తెలుసు అని ఆయన తెలిపారు. ప్రఫుల్ తలేరా గ్లోబల్ కామన్స్ గురించి మాట్లాడుతూ.. ఇవి గ్రహం (ప్లానెట్) యొక్క జాతీయ అధికార పరిధికి వెలుపల ఉన్న భాగాలు, అన్ని దేశాలకు ప్రాప్యత కలిగి ఉంటాయి. అంతర్జాతీయ చట్టం నాలుగు గ్లోబల్ కామన్‌లను గుర్తిస్తుంది, అవి హై సీస్ (బ్లూ వాటర్), వాతావరణం, అంటార్కిటికా మరియు ఔటర్ స్పేస్. ఈ నాలుగింటిలో నీలి జలాలు అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్నారు.

"సముద్ర రంగంలో ఆవిష్కరణ కేవలం సాంకేతికతకు సంబంధించినది కాదు; ఇది రాబోయే తరాలకు స్థిరమైన పురోగతికి సంబంధించినది" అని ఆయన నొక్కి చెప్పారు. యంగ్ ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (వైఎఫ్ఎల్ఓ) ఛైర్‌పర్సన్ రిధి జైన్ తన ప్రారంభ వ్యాఖ్యలను చేస్తూ, బ్లూ ఎకానమీ సూత్రాల ద్వారా మార్గనిర్దేశం చేయబడిన సముద్రపు విస్తారమైన నీలి క్షితిజాలను అన్వేషించాలనే మా తపనను ఈ సెషన్ ప్రతిబింబిస్తుందని అన్నారు. కెప్టెన్ దిలీప్ దొండే, ఐశ్వర్య బొడ్డపాటి, మిస్టర్ ప్రఫుల్ తలేరాలు ఈ సమావేశంలో పాల్గొనడం ఒక గొప్ప విశేషం. వారు సముద్ర చర్చలలో ముందంజలో ఉన్న విజ్ఞాన సంపదను, స్ఫూర్తిని తెలియజేస్తారు అని ఆమె అన్నారు. ఐశ్వర్య బొడ్డపాటి తన కళాశాల నుండి 10 సంవత్సరాల పాటు భారత నౌకాదళంతో తన ప్రయాణాన్ని, సాహస యాత్రను పంచుకున్నారు. మేము మా మిషన్‌ను పూర్తి చేయడానికి ఎనిమిదిన్నర నెలలు సముద్రపు నీటిపై ఉన్నాము. ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. మొదట్లో, నేను ఈ సాహసోపేతమైన మిషన్‌లో ఎందుకు చేరాను అని నాకు అనిపించింది. ప్రతి రోజు ఒకే సవాలుగా నిలిచింది. కానీ, మెల్లగా అడ్జస్ట్ అయ్యాను. తాగు నీటికి కటకటలాడుకున్నాం. సముద్రం మధ్యలో త్రాగు నీరు కావాలంటే వర్షం నీటి కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. మేము భారతదేశానికి చాలా దగ్గరగా తిరిగి వచ్చినప్పుడు, మా బోట్ స్టీరింగ్ విరిగిపోయింది. మేము గాలి, పడవ బోటును నిర్వహించాలి, సమతుల్యం చేయాల్సి వచ్చింది, అని ఆమె చెప్పింది.

నా తల్లిదండ్రులు విజయవాడ, గుంటూరుకు చెందినవారు. నేవీలో నా కెరీర్‌కు వారు ఎప్పుడూ ప్రోత్సహించారు. నేను హైదరాబాద్‌లో పుట్టాను. దేశానికి సేవ చేయడం గర్వంగా భావిస్తున్నాను. నా విద్యాభ్యాసం తర్వాత నేను ఓడల రూపకల్పన, నిర్మాణంలో నేనుయ్ నేవీలో పనిచేశాయి. నాకు ఎప్పుడూ సముద్రం, నీళ్లంటే భయం. ఆ భయాన్ని జయించాలనుకున్నాను. అందుకే ప్రపంచాన్ని చుట్టే సాహసోపేతమైన మిషన్‌ని ఎంచుకున్నాను. కెప్టెన్ దిలీప్ దొండే, తన అనుభవాలను మరియు సవాళ్లను ఒంటరిగా, సహాయం లేకుండా భూగోళాన్ని చుట్టివచ్చిన మొదటి భారతీయుడుగా తన అనుభూతులను పంచుకున్నారు. దేశంలోనే తొలిసారిగా నేనే దీనికి శ్రీకారం చుట్టడం వల్ల ప్రాధాన్యత ఏర్పడింది. మొదటి వ్యక్తి కావడంతో చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. నియంత్రణ సవాళ్లు ఉన్నాయి. నేవీలో కెరీర్ చాలా సవాలుతో కూడుకున్నది. నేను చాలా మంది యువకులను ఇండియన్ నేవీలోకి రావాలని ప్రోత్సహిస్తున్నాను. భారతదేశం 7000 కి.మీ తీరప్రాంతాన్ని కలిగి ఉంది. వాతావరణం బాగుంది. వాటర్ స్పోర్ట్స్‌లో కూడా యువత సత్తా చాటవచ్చని తెలిపారు.






# జోరు మామూలుగా లేదు

నక్క తోక తొక్కి టాలీవుడ్‌లోకి అడుగు పెట్టినట్టుంది పూణే భామ భాగ్యశ్రీబోర్సే. తెలుగులో ఈ ముద్దుగుమ్మ నటించిన ఒక్క సినిమా కూడా ఇంతవరకూ విడుదల కాలేదు. కానీ అవకాశాలు మాత్రం వరుస పెట్టాయి. దానికి కారణం కేవలం భాగ్యశ్రీ అందమే. లుక్ పరంగా తెలుగు నేటివిటీకి దగ్గరగా ఉండటం కూడా ఓ కారణం కావొచ్చు. రవితేజ 'మిస్టర్ బచ్చన్'లో భాగ్యశ్రీ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదల కాకుండానే మరో మూడు తెలుగు సినిమాలకు సంతకం చేసేసింది ఈ అందాలభామ. అందులో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న సినిమా ఒకటి. ఈ సినిమా షూటింగ్‌లో కూడా ఇప్పటికే భాగ్యశ్రీ పాల్గొన్నట్టు తెలుస్తున్నది. ఇక రెండో సినిమా నానిది. ఆయన హీరోగా సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనుంది. అందులో కూడా భాగ్యశ్రీబోర్సేనే కథానాయిక. వచ్చే ఏడాది ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. అలాగే.. 'లక్కీభాస్కర్' తర్వాత దుల్కర్ సల్మాన్ మళ్లీ తెలుగులోనే ఓ సినిమా చేయనున్నారట. రవి అనే కొత్త దర్శకుడు తెరకెక్కించనున్న ఈ సినిమాలో కూడా భాగ్యశ్రీబోర్సేనే కథానాయికగా కన్ఫర్మ్ అయ్యిందట. ఈ సినిమా ప్రకటన త్వరలో రానుంది. ఈ అందాలభామ జోరు చూస్తుంటే, అనతికాలంలోనే టాలీవుడ్ టాప్ హీరోయిన్ అనిపించుకునేలా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# వెంకటేశ్ హీరోయిన్ ఫైనల్..





టాలీవుడ్‌లో కొన్ని కాంబినేషన్స్‌లో సినిమా వస్తుందంటే క్యూరియాసిటీ బాగా ఉంటుంది. పక్కా ఎంటర్‌టైన్ మెంట్ గ్యారంటీ అని ప్రేక్షకులు ముందే ఫిక్సయిపోతారు. అలాంటి క్రేజీ కాంబోనే వెంకటేశ్ అనిల్ రావిపూడి. ఈ ఇద్దరి కాంపౌండ్ నుంచి వచ్చిన ఎఫ్2, ఎఫ్ 3 సినిమాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఈ ఇద్దరూ మరోసారి నవ్వులు పంచేందుకు రెడీ అవుతున్నారు. ఎఫ్2, ఎఫ్ 3 తెరకెక్కించిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. కాగా ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఎవరు కనిపించబోతున్నారనే దానిపై పలు వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. తాజా అప్‌డేట్ ఒకటి దానిపై క్లారిటీ ఇచ్చేస్తుంది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఫైనల్ అయినట్టు సమాచారం. దీనిపై మేకర్స్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడా ఉండబోతుందట. అంతేకాదు కథానుగుణంగా రెండో హీరోయిన్ కూడా ఉండనుండగా.. ఇంతకీ ఎవరినీ తీసుకోబోతున్నారనన్నది సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రం ఆగస్టులో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలపై రానున్న రోజుల్లో క్లారిటీ రానుంది. కామిక్ స్టైల్ ఉన్న అనిల్ రావిపూడి, వెంకీ కాంబినేషన్‌లో రాబోతున్న తాజా ప్రాజెక్ట్ హ్యాట్రిక్ హిట్‌గా నిలవడం ఖాయమని అప్పుడే అంచనాలు వేసుకుంటున్నారు సినీ జనాలు.

# యాక్షన్‌తో రఫ్ఫాడిస్తుంది

ఇటీవలే 'అరణ్మనై2' (తెలుగులో 'బాక్') చిత్రంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అగ్ర కథానాయిక తమన్నా. కథాంశాల ఎంపికలో కొత్తదనానికి పెద్దపీట వేస్తూ కెరీర్‌లో దూసుకుపోతుందీ భామ. తాజా తెలుగు చిత్రం 'ఓదెల 2'లో ఈ అమ్మడు యాక్షన్ విన్యాసాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నది. అశోక్‌తేజ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్ నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సన్నివేశాల కోసం తమ న్నా ప్రత్యేక శిక్షణ తీసుకుందని, ఆమెలోని ఇంటెన్స్ యాక్షన్ కోణాన్ని ఆవిష్కరించే చిత్రమవుతుందని దర్శకుడు తెలిపారు. 'ఓదెల' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిస్తున్న ఈ సినిమా యాక్షన్, థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతుందని నిర్మాతలు తెలిపారు.

# సన్నీడియోల్ జాట్



సన్నీ డియోల్ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా హిందీ చిత్రం ఇటీవలే లాంఛనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకాలపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ ఇటీవలే హైదరాబాద్‌లో ప్రారంభమైంది. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్న తొలి హిందీ చిత్రం ఇదే కావడం, సన్నీడియోల్ వంటి అగ్ర హీరో నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలే ఏర్పడ్డాయి. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి 'జాట్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారని తెలిసింది. ఈ సినిమాలో సన్నీడియోల్ లార్జర్ దేన్ లైఫ్ క్యారెక్టర్‌లో కనిపిస్తాడని, కథానుగుణంగా టైటిల్‌ను పెట్టారని అంటున్నారు. సెప్టెంబర్‌లోగా ఈ చిత్రాన్ని పూర్తి చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని సమాచారం. సయామీఖేర్, రెజీనా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: రిషి పంజాబీ, సంగీతం: తమన్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com